నా ననన నాన నననాన నననా నా ననన నాన నననాన నననా....

అసలేం గుర్తుకు రాదు నా కన్నుల ముందు నువ్వు ఉండగా...

అసలేం తోచదు నాకు ఓ నిముషం కూడా నిన్ను చూడక...

నీలో ఉందీ నా ప్రాణం అది నీకు తెలుసునా... ఉన్నా నేను నీ కోసం నువ్వు దూరమైతే బతకగలనా...

అసలేం గుర్తుకు రాదు నా కన్నుల ముందు నువ్వు ఉండగా...

అసలేం తోచదు నాకు ఓ నిముషం కూడా నిన్ను చూడక...

గోరువెచ్చని ఊసుతో చిన్న ముచ్చటని వినిపించనీ.. ఆకుపచ్చని ఆశతో నిన్ను చుట్టుకునీ చిగురించనీ..

అల్లుకోమని గిల్లుతున్నది చల్ చల్లని గాలి తెల్లవారులు అల్లరల్లరి సాగించాలి ఏకమై .....

ఏకమయ్యే ఏకాంతం లోకమయ్యే వేళ అహ జంట ఊపిరి వేడికి మరిగింది వెన్నెల...

అసలేం గుర్తుకు రాదు నా కన్నుల ముందు నువ్వు ఉండగా...

అసలేం తోచదు నాకు ఓ నిముషం కూడా నిన్ను చూడక...

నీలో ఉందీ నా ప్రాణం అది నీకు తెలుసునా... ఉన్నా నేను నీ కోసం నువ్వు దూరమైతే బతకగలనా...

అసలేం గుర్తుకు రాదు నా కన్నుల ముందు నువ్వు ఉండగా...

అసలేం తోచదు నాకు ఓ నిముషం కూడా నిన్ను చూడక...

కంటిరెప్పల చాటుగా నిన్ను దాచుకొని బంధించనీ.. కౌగిలన్తల సీమలో కోట కట్టుకొని కొలువుండనీ...

చెంత చేరితే చేతి గాజులు చేసే గాయం జత మధ్యన సన్నజాజులు హా హా కారం మళ్లీ మళ్లీ ........

మళ్లీ మళ్లీ ఈరోజు రమ్మన్న రాదేమో నిలవనీ చిర కాలమిలాగే ఈ క్షణం

||అసలేం గుర్తుకు రాదు ||

నీలో ఉందీ నా ప్రాణం అది నీకు తెలుసునా ఉన్నా నేను నీ కోసం నువ్వు దూరమైతే బతకగలనా

||అసలేం గుర్తుకు రాదు ||

www.telugulyrics.org



Contributed By: Rama Prabhala